# రిటైర్‌మెంట్

-యెన్నం ఉపేందర్

ఎంతో ఉత్సాహంగా తన పని తాను చేసుకుంటూ, తన తోటి ఉద్యోగుల్ని నవ్విస్తూ పనిచేసుకునే చలపతి ఆ లిస్టు చూసి మౌనం వహించాడు. రానున్న ఆరు నెలల్లో ఎవరెవరు పదవీ విరమణ చేయబోతున్నారో తెలిపే లిస్టది. అందులో చలపతి పేరు కూడా ఉంది.

'తాను రిటైర్ అయ్యే రోజొచ్చిందా' అని చలపతి మదన పడసాగాడు.

చలపతి ఓ కేంద్ర ప్రభుత్వ కార్యాలయంలో సెక్షన్ ఆఫీసర్. అతనికి పెళ్ళికెదిగిన ఇద్దరు ఆడపిల్లలున్నారు. బిల్డింగు లోను తీసుకొని ఓ ఇల్లు కట్టుకున్నాడు. తాను ఇన్నేళ్ళు సంపాదించింది పిల్లల చదువుకే సరిపో యింది. పెళ్ళి చేద్దామనుకుంటే బోలెడు కట్నం అడుగు తున్నారు. ఎక్కువ చదువుకున్నా కట్నం ఎక్కువే అడుగు తుండటంతో చలపతికి ఏం చేయాలో తోచట్లేదు.

'నీకేమయా! మహారాజువి. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నావు. రోజు పై సంపాదన రావటం లేదూ!' ఎంతోమంది దెప్పిపొడుపులు.

ఎవరెన్ని విధాల అనుకున్నా తాను మాత్రం అక్రమ సంపాదన వైపు దృష్టి పెట్టలేదు. ఆఫీసుకు అందరి కంటే ముందే వచ్చి, అందరూ వెళ్ళిపోయిన తరవాత వెళ్తాడు చలపతి. ఏ రోజు పని ఆ రోజే పూర్తిచేసు కుంటాడు.

'ఎందుకు సార్ మీరు ఫైలు రాగానే డిస్పోస్ చేస్తారు' అంటూ ఆఫీసు సిబ్బంది అడుగుతుంటారు. దానికి చలపతి,

'ఫైళ్ళంటే కాగితాలయా? ఫైళ్ళ వెనుక మనుష లుంటారు, వారి జీవితాలుంటాయి' అంటుండేవాడు ఒకింత అసహనంగా.

'ఇతను ఈ కాలపు మనిషి కాదు' అంటూ ఆఫీసు లోని తోటి ఉద్యోగులు భోజనాల సమయంలో చల పతిపై వ్యంగ్యోక్తులు విసురుతుంటారు. మరికొందరు తాము అక్రమంగా డబ్బులు తీసుకోడానికి చలపతి అడ్డుతగులుతున్నాడని మనసులో ద్వేషం పెంచు కున్నారు.

లిస్టులో తన పేరు చూసుకున్నప్పటి నుంచి చల పతి మనసు కలవరం చెందింది. అతనిలో మునుపటి ఉత్సా హం లేదు. పలకరిస్తేనే పలుకుతున్నాడు. ఇక ఇంటిలో సంగతి సరే సరి. ఇదివరలో భార్యకు ఆఫీ సులో జరిగే ప్రతి విషయాన్ని చెబుతుండేవాడు.

'అదేంటండి? అలా ఉన్నారు' అని భార్య అడిగిందే తడవుగా గయ్యిన లేస్తున్నాడు చలపతి.

'నేనెలా ఉంటే నీకేంది? నీ పని నువ్వు చూసుకో' అని అరుస్తున్నాడు.

భర్త ఎందుకలా మారాడో ఆమెకి అర్థం కాలేదు. ఆమె మౌనంగా ఉండటం నేర్చుకుంది.

తోటి ఉద్యోగులు చలపతిలో వస్తున్న మార్పుల్ని గమనిస్తూనే ఉన్నారు. ఈ మధ్య ఫైళ్ళు అతని టేబుల్‌పై పేరుకుపోతున్నాయి. తన వస్తువుల్ని ఎవరైనా ముట్టు కుంటే చలపతి కస్సుమంటున్నాడు. రాను రాను ఫైళ్ళు విసిరేయటం వరకు వచ్చింది.

'ఏదోలే నాలుగు రోజులు కళ్ళు మూసుకుంటే రిటర్ అవుతాడని' తోటి ఉద్యోగులు సహనం వహించ

## కాగడాలు

మణి ముకురం
కళాయి రహితమైతే
నిజరూపం చూపలేదు.
పెడసరం మాట
నొచ్చుకున్న మనస్సుని
ప్రేమతో స్పర్శించలేదు
గతించిన గతం / గణ్యమైన క్షణాన్ని
తిరిగి ఇవ్వలేదు.
చిమ్మచీకటి
దివ్వె జ్వలించకుంటే
ఉజ్వల వెలుగు పొందలేదు.
మొగ్గ వికసించి / పూవై కూర్చుంటే
గుండెల మీద కుంపటైందని
తల్లి వేరు తల్లడిల్లుతుంది
రమణీ రత్నమంటి
నవ వధువునిచ్చినా
వరుని కట్నం కాలాగ్ని అయిందని
రత్న గర్భ శోకిస్తుంది.

-కనపర్తి రాజశేఖరమ్

సాగారు.

అతని రిటైర్‌మెంటు రోజు రానే వచ్చింది. చలపతి మాసిన గడ్డం, దుస్తుల్లో ఆఫీసుకి వచ్చాడు. సాయంత్రం ఫంక్షను చేస్తామని అడిగితే,

'నో. నాకే ఫంక్షను అక్కరలేదు. నేను రిటైర్ కాను' అని టేబుల్‌పై తలపెట్టి భోరున ఏడ్చాడు.

తోటి సిబ్బంది చేసేదేమి లేక మిన్నకున్నారు. ఆఫీసు సమయం తర్వాత చలపతి దగ్గర నుంచి బీరువా తాళపు చేతులు తీసుకునేందుకు, చలపతి తర్వాత సీనియర్ మురళి చలపతిని అడిగాడు. అంతే! చలపతి అతని కొట్టినంత పని చేశాడు.

'సరేలే. ఈ రోజు పదవీ విరమణ సందర్భంగా మనసులో బాధపడి ఉంటాడు. ఇవ్వాళ కాకపోయిన, రేపైన ఇవ్వడా? నేను ఇంటికెళ్ళి తెచ్చుకుంటాను' అనుకున్నాడు మురళి.

మరుసట రోజు ఆఫీసులోని ఉద్యోగులు ఖాళీగా ఉన్న చలపతి సీటువైపు చూస్తూ తలోవిధంగా అనుకోసాగారు.

'మనిషి మంచివాడే. కాకపోతే రిటైర్‌మెంటుని తెలిసి మానసిక వ్యధకి గురైనాడు. ఇన్నేళ్ళ ఉద్యోగ జీవితాన్ని ఒక్క రోజులో ముగించేయాలంటే ఎవరికైనా బాధే కదా' దాదాపు అందరిలో వ్యక్తమైన అనుభూతి సారాంశమిది.

ఎవరూ ఎదురు చూడని విధంగా చలపతి హుటాహుటిన ఆఫీసు లోపలికి వచ్చి, తన సీట్లో తాను కూర్చొన్నాడు. అతని చేతిలో తాళపు చేతులున్నాయి. అతని వెనుకే రొప్పుకుంటూ మురళి కూడా వచ్చాడు.

తాళపు చేతులు ఇస్తాడేమోనని ఇంటికి వెళ్లిన మురళికి చలపతి 'నేనివ్వను పో' అని చీదరించుకున్నాడు. 'నేనాఫీసుకి వస్తా'నని పరుగెత్తుకుంటూ వచ్చాడు.

ఇక లాభం లేదని మురళి, చలపతి దగ్గర నుంచి బలవంతంగా తాళపు చేతులు లాక్కున్నాడు. తాళపు చేతులు తన చేతుల్లోంచి వెళ్ళగానే, చలపతి పరుగున ఇంటికి వచ్చాడు. ఎవరికి చెప్పకుండా రూంలో వాలు కుర్చీపై కూర్చున్నాడు. కళ్ళు మూసుకొని అలాగే మౌనంగా చాలాసేపు ఉన్నాడు.

భర్త ఏం మాట్లాడకపోయేసరికి భార్య చలపతిని తట్టింది. చలపతి శరీరం కుర్చీలో నుంచి జారి పోయింది. అతని చేతిలో రిటైర్‌మెంటు పేపర్లు రెపరెపమంటున్నాయి. ■

# అసలు కంటే వడ్డీ ముద్దు

రాజ్యాలూ లేవు! రాజులూ లేరు!

దేశ బహిష్కరణలు అసలే లేవు!

వారంతట వాళ్ళే దేశం వదలి వెడుతున్నారు.

అలాగే నా బాబు కూడా పరాయి దేశానికి వెళ్ళాడు.

నా బాబుకొక బాబు - వాడు మాత్రం వాడి బాబుతోనే ఉన్నాడు.

భూగోళ రీత్యా దూరమైనా మానసికంగా వాళ్ళు నాకు దగ్గరే!

కాని, నా మనసులో చూసుకుని సంతోషించడానికి, నేను మహర్షిని కాను.

అప్పుడప్పుడు నా మనసుకి అనిపిస్తుంది - నాకే కనుక రెండు రెక్కలుంటేనని!

"ధన మూలమిదం జగత్" - దేశంలో ధన దాహం! ఈ దాహం తీరక పరాయి దేశానికి వెళ్ళడం.

నాకూ నా మనవడ్ని చూడాలన్న మమతా దాహం! ధనానికి సంబంధించిన సామెత చెప్తే బాగా అర్థమవుతుంది.

అసలు కంటే వడ్డీ ముద్దు.

# ఎదురీత

పసిడి అయితే చాలు! పాప పుణ్యాల తలపు లేదు!

మహా పతివ్రత మాంగల్యమైనా పుటుక్కుమని తెంపుకు పోయే ప్రవీణులు!

ఇత్తడిని పుత్తడిగా నమ్మించి, వున్న కాస్త పుత్తడిని తస్కరించి, పుత్తడి బొమ్మలను భోరుమనిపించే పురుషోత్తములు!

తిరస్కరించడానికి బంగారం లేకపోతే, మానవ మృగమై, మాన ధనం దొంగిలించే నీచాధములు!

సంఘంలో యీ ఎదురీత ఎన్నాళ్ళోనని, సబలనైన ఈ ఆయుర్దాయం యింకా ఎంతుందోనని, ఎల్లవేళలా కుమిలిపోతున్నాను.

బ్రతుకు భయంతో, అమ్మకి నమస్కరించడం మానేశాను, "ధీర్ఘాయుష్మాన్ భవ" అని దీవిస్తుందేమో నన్న భయంతో!

-భమిడిపాటి సోమయాజి